Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

# RAJADHANIVARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కాదే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue) : 4 పేజీలు (Pages) : 4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

శుక్రవారం, 27 - 6 - 2025

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com RNI No.: APTEL/2019/77985 స్థాపితం : 2015

## ప్రధానికి సీఎం లేఖ.. రైలు చార్జీలు పెంచొద్దు : ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్



**చెన్నై:** రైలు టిక్కెట్ ధరలు జూలై నెల ఒకటో తేదీ నుంచి స్వల్పంగా పెంచేందుకు రైల్వే శాఖ తీసుకున్న నిర్ణయంపై ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ స్పందించారు. ఈ మేరకు ఆయన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాశారు. ఈ విషయంపై ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. భారతీయ రైల్వే అనేది పేద, మధ్యతరగతి ప్రజలకు కేవలం ఒక ప్రయాణ సౌకర్యం మాత్రమే కాకుండా, వారి జీవితాల్లో ఒక అంతర్భాగ మన్నారు. ఇదిలా వుంటే, తాను చెన్నై నుంచి కాట్పాడికి రైలులో ప్రయాణించగా, కాట్పాడి ప్రజలు స్వాగతం పలకడం ఆనవాయితీ అన్నారు. అయితే, ఈసారి ప్రజల్లో అంత ఉత్సాహం కనిపిం చలేదన్నారు. దీనికి కారణం వచ్చే నెల నుంచి రైల్వే చార్జీలు పెంచబోతున్నారనే విషయం వారిని తీవ్రగా కలచివేస్తుందనే విషయాన్ని గ్రహించానన్నారు. ఈ పరిస్థితుల్లో పేద, మధ్యతరగతి ప్రజలపై రైలు చార్జీలను పెంచి ప్రయాణ భారాన్ని మోపొద్దని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రైల్వే మంత్రి అశ్వని వైష్ణవ్‌లకు ప్రజల తరపున విజ్ఞప్తి చేస్తున్నట్టు ఆ లేఖలో పేర్కొన్నారు.

## అమ్మవారికి తొలి సారెను సమర్పించిన ఈవో శీనానాయక్ దంపతులు




**విజయవాడ, (రాజధాని వార్తలు):** ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఇంద్ర కీలాద్రి కనకదుర్గమ్మ ఆలయంలో గురువారం నుంచి నెల రోజుల పాటు వారాహి ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఈవో శీనానాయక్ దంపతులు తొలి సారెను సమర్పించారు. మేళతాళాలతో మంగళ వాయిద్యాల నడుమ అమ్మవారికి సారే సమర్పించారు. పసుపు, కుంకుమ, పువ్వులు, గాజులు, చలిమిడి, గోరింటాకు అమ్మవారికి శేష వస్త్రాలను సమర్పించారు.

**అమ్మవారికి సారె సమర్పించడం సంతోషంగా ఉంది..**

ఈ సందర్భంగా ఈవో శీనానాయక్ మీడియాతో మాట్లాడారు. తమ చేతుల మీదుగా అమ్మవారికి సారె సమర్పించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆషాఢ మాసంలో అమ్మవారిని తమ పుట్టింటికి రమ్మని వేడుకుంటూ సారె సమర్పించామన్నారు. ఆషాఢ మాసంలో నెల రోజులపాటు అంగరంగ వైభవంగా సారే సమర్పణ కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. తెలంగాణ నుంచి అమ్మ వారికి ఈనెల 29వ తేదీన బంగారు బోనం సమర్పిస్తారని చెప్పుకొచ్చారు. ఈ మాసంలోనే అమ్మవారికి శాఖాంబరి ఉత్సవాలు జరుగు తాయన్నారు. జులై 8, 9, 10 తేదీల్లో శాకంబరీ ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. ఈరోజు నుంచి నెల రోజులపాటు ఇంద్ర కీలాద్రిపై వారాహి ఉత్సవాలు జరుగుతాయని ఈవో శీనానాయక్ వెల్లడించారు.

**నెల రోజులపాటు ఉత్సవాలు..**

కాగా, ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మకు భక్తులు సారెను సమర్పించడం ఆనవాయితీ. తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, కర్ణాటక నుంచీ దుర్గమ్మకు భక్తులు సారె సమర్పిస్తారు. మహామండపం ఆరో అంతస్తులో ఉత్సవ మూర్తిని ప్రతిష్ఠించి పూజలు చేస్తారు. మూలవిరాట్ దర్శనం అనంతరం ఉత్సవమూర్తికి సారెను సమర్పిస్తారు. కాగా, వైదిక కమిటీ సూచనల మేరకు హోమ గుండాలు, భక్తులు కూర్చునేందుకు తివాచీలు ఏర్పాటు తదితర అంశాలపై ఈవో శీనా నాయక్ ఇప్పటికే అధికారులకు పలు సూచ నలు చేశారు. వారాహి అమ్మవారి నవరాత్రుల గురించి ప్రచారం చేసి విజయవంతం చేయాలని పలు విభాగాలకు ఆదేశాలిచ్చారు. వారాహి ఉత్సవాలు గురువారం (26వ తేదీ) నుంచి జులై 24వ తేదీ వరకూ నిర్వహించనున్నారు.

## జలహారతి కార్పొరేషన్ లిమిటెడ్ ఏర్పాటు చేసిన ప్రభుత్వం

**అమరావతి, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జల హారతి కార్పొరేషన్ లిమిటెడ్‌ను ఏర్పాటు చేసింది. విజయవాడ కేంద్రంగా జలహారతి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇది పోలవరం – బనకచర్ల నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్పొరేషన్. అలాగే ఇతర ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేసేందుకూ పని చేస్తుంది. విజయవాడలో జలవనరుల శాఖ కార్యా లయంలో 'జలహారతి' కార్పొరేషన్ లిమిటెడ్ ఏర్పాటైంది. బనక చర్లతోపాటు ఇతర ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేసేలా ఈ సంస్థకు బాధ్యతలు అప్పగించింది ఏపీ ప్రభుత్వం.

**ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం..**

కాగా, తెలుగు రాష్ట్రాల్లో పోలవరం–బనకచర్ల లింక్ ప్రాజెక్టు వివా దంగా మారిన సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్టుకు చంద్రబాబు సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వగా.. తెలంగాణ ప్రభుత్వం మాత్రం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. తెలంగాణ నీళ్లను ఏపీ దోచుకుపోవాలని చూస్తోం దంటూ ఆరోపణలు గుప్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో బనకచర్ల ప్రాజెక్టు కోసం తాజాగా జలహారతి కార్పొరేషన్ లిమిటెడ్ ని ఏపీ సర్కార్ ఏర్పాటు చేసింది. సముద్రంలోకి వృథాగా పోతున్న గోదావరి జలాలను రాయలసీమ, పల్నాడు ప్రాంతాలకు




సాగు, తాగునీరు అందించడమే ఈ సంస్థ ప్రధాన లక్ష్యమని ప్రభుత్వం పేర్కొంది. అయితే దీనిపై తెలంగాణ సర్కార్ ఏ విధంగా స్పందిస్తుందో వేచి చూడాలి.

**100 శాతం ప్రభుత్వ నిధులతో ఏర్పాటు**

అమరావతి కేంద్రంగా పనిచేయనున్న ఈ సంస్థను 100 శాతం రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేస్తున్నట్టు సర్కార్ పేర్కొంది. ఈ సంస్థకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఛైర్మన్‌గా, జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు వైస్ ఛైర్మన్‌గా, ముఖ్య కార్యదర్శి సీఈవోగా బాధ్యతలు చేపట్టనున్నారు.

## ఏపీలో సైబర్ క్రైమ్స్‌పై ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయి : రఘురామ

**అమరావతి, (రాజధాని వార్తలు):** సైబర్ క్రైమ్స్‌పై ఏపీలో ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణమరాజు పేర్కొన్నారు. ఇవాళ (గురువారం) ఏపీ అసెంబ్లీ కమిటీ హాల్లో రఘురామ కృష్ణమరాజు నేతృత్వంలో పిటిషన్ల కమిటీ సమావేశం జరిగింది. పిల్లలు, మహిళలు బెట్టింగ్ యాప్‌ల బారిన పడుతున్నారని వెల్లడించారు. టెక్నాలజీ ద్వారా ప్రజలను నిండా ముంచేస్తున్నారని అన్నారు. పిటిషన్ కమిటీలో సైబర్ క్రైమ్, బెట్టింగ్ యాప్‌లపై చర్చించామని తెలిపారు రఘు రామ. సైబర్ క్రైమ్‌లు ఏపీలో బాగా పెరిగిపోతున్నాయని రఘు రామ చెప్పారు. లోన్ యాప్‌లో మొదట రూ.10 వేలు ఇచ్చి.. ఆ తర్వాత రూ. 20,000 కట్టాలని వేధిస్తున్నారని అన్నారు. ఏపీలో ఆన్‌లైన్ జూదం నివారణకు ఎలాంటి చట్టాలు అమలు చేయాలనే విషయంపై చర్చించామని తెలిపారు. శాసనసభ పనిదినాలు పెంచాలనే పిటిషన్‌లు కూడా ప్రజల నుంచి వస్తున్నాయని వెల్లడించారు. ఇకపై ప్రతీ 15 రోజులకోసారి పిటిషన్ల కమిటీ సమావేశమై ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. తెలంగాణలో బెట్టింగ్ యాప్‌ల బారిన పడి 960 మంది మరణించారని.. . ఏపీలో ఎంతమంది నష్టపోయారో తెలియదు, లెక్కలేదని చెప్పారు రఘురామ. ప్రతిరోజు సైబర్ క్రైమ్‌కి 700 ఫిర్యాదుల వరకు వస్తున్నాయని.. అందులో ఎన్ని ఎఫ్ఐఆర్‌లు నమోదు అవుతున్నాయో తెలియదని రఘురామ అన్నారు. సైబర్ క్రైమ్ కేసుల విషయంలో ప్రజలు స్వయంగా నిలదీయాలని చెప్పారు. ఏపీ పోలీసులకు పరుగు పందెంలో మాత్రమే గెలిస్తే సరిపోదని..ఐటీ నాలెడ్జ్ కూడా అవసరమని సూచించారు. అలాంటి వారిని పోలీస్ శాఖలో తీసుకోవాలని.. అప్పుడే సైబర్ క్రైమ్‌లు అదుపులోకి వస్తాయని రఘురామ పేర్కొన్నారు.

## రూ.430 కోట్లతో ఏపీలో పర్యాటక ప్రాజెక్టులు




**రాజమహేంద్రవరం, (రాజధాని వార్తలు):** పుష్కర ఘాట్ వద్ద అఖండ గోదావరి ప్రాజెక్టుకు ఇవాళ(గురువారం) ఉదయం కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రులు నిమ్మల రామానాయుడు, కందుల దుర్గేష్, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి స్థానిక నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. రాజమండ్రి అంటే గుర్తుకొచ్చేది గోదావరి తీరం అన్నారు. అలాగే డొక్కా సీతమ్మ, ఆదికవి నన్నయ్యకు జన్మనిచ్చిన నేల గోదావరి ప్రాంతమని పేర్కొన్నారు. మరోవైపు రూ.430 కోట్లతో ఏపీలో పర్యాటక ప్రాజెక్టులు చేపడుతున్నట్లు డిప్యూటీ సీఎం చెప్పుకొచ్చారు.

**యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు**

ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనలతో పర్యాటక రంగంలో యువ తకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేగంగా అభివృద్ధి చేస్తున్నాయని ప్రశంసించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా కేంద్ర మంత్రి షెకావత్ సహకారం అందించారన్నారు. అలాగే పోలవరం ప్రాజెక్టు కోసం షెకావత్ సహకారం అందించారని కొనియాడారు. ఏపీలో 974 కిలోమీటర్ల నదీ తీరం ఉందని, విదేశాల్లో నదీ తీరాలను పర్యాటక రంగంగా అభివృద్ధి చేసిన విధంగా అఖండ గోదావరి ప్రాజెక్టును పర్యాటకంగా తీర్చిదిద్దుతామన్నారు. 2035 నాటికి రాష్ట్రవ్యాప్తంగా ఏపీలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తామని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

**టూరిజం స్పాట్‌గా హేవలాక్ రైల్వే వంతెన..**

రాజమండ్రి వద్ద గోదావరిపై 127 సంవత్సరాల చరిత్ర ఉన్న హేవలాక్ రైల్వే వంతెనను టూరిజం స్పాట్‌గా ప్రభుత్వం అభివృద్ధి చేస్తోంది. రాజమండ్రి రూరల్ బొమ్మూరులో రూ.15 కోట్లతో నిర్మా ణం చేపట్టిన సైన్స్ మ్యూజియాన్ని కేంద్ర మంత్రి షెకావత్, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రారంభోత్సవం చేయనున్నారు. అలాగే దివాన్ చెరువు వద్ద రూ.30 కోట్ల వ్యయంతో ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ అకాడమీకి శంకుస్థాపన చేయనున్నారు.

**పటిష్ట భద్రత ఏర్పాట్లు**

అఖండ గోదావరి ప్రాజెక్టు శంకుస్థాపనకు కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వస్తున్న సందర్భంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశామని కలెక్టర్ ప్రశాంతి, ఎస్పీ నరసింహ కిశోర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్లాస్టిక్ రహితంగా నిర్వహిస్తున్నామని, తాగునీటికి ప్లాస్టిక్ వాడకుండా ప్రత్యా మ్నాయ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. పుష్కర్‌ఘాట్ వద్ద గజఈతగాళ్లు, రెస్క్యూ బోట్లను అందుబాటులో ఉంచామన్నారు.

## మోదీ విజన్, చంద్రబాబు ప్లానింగ్‌తో ఏపీ అభివృద్ధి

### - కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్




**విజయవాడ, (రాజధాని వార్తలు):** ప్రధానమంత్రి నరేంద్రమోదీ విజన్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్లానింగ్‌తో ఏపీలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ఉద్ఘాటించారు. గత ఏడాది కాలంగా రూ. 450 కోట్లను వివిధ ప్రాజెక్ట్‌ల కింద ఖర్చు చేశామని వెల్లడించారు. టూరిజం శాఖ తరపున ఏడు ప్రాజెక్ట్‌లకు ఈ నిధులు వెచ్చించామని తెలిపారు. ఇవాళ(గురువారం) రాజమండ్రిలో కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్ పర్యటించారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో కలిసి అఖండ గోదావరి, సైన్స్ సెంటర్, ఫారెస్ట్ అకాడమీకి శంకుస్థాపన, ప్రారంభోత్సవాల్లో గజేంద్ర సింగ్ షెకావత్ పాల్గొన్నారు. అనంతరం కేంద్రమంత్రి మీడియాతో మాట్లాడారు. డబుల్ ఇంజన్ సర్కార్‌తో ఏపీ వేగంగా అభివృద్ధి చెందుతోందని కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ పేర్కొన్నారు. చంద్రబాబుని కలిసి పలు ప్రాజెక్ట్‌లపై కూడా చర్చించామని తెలిపారు. ఇరిగేషన్, టూరిజం అభివృద్ధికి కేంద్రప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని అన్నారు. ప్రణాళికాబద్ధంగా ప్రాధాన్యత క్రమంలో పనులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. పెహల్గాంలో పరిస్థితులు పూర్తిగా అదుపులోకి వచ్చాయని చెప్పారు. పర్యాటకులు స్వేచ్ఛగా అక్కడ ప్రాంతాలను సందర్శించవచ్చని తెలిపారు. మరో పదిహేను రోజుల్లో అక్కడ పర్యాటకుల సందడి మొదలవుతుందని గజేంద్ర సింగ్ షెకావత్ పేర్కొన్నారు.

**ఎమర్జెన్సీ ప్రజాస్వామ్యంపై అతిపెద్ద దాడి : గజేంద్ర సింగ్ షెకావత్**

ఎమర్జెన్సీపై కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ కీలక వ్యాఖ్యలు చేశారు. '1975 జూన్ 25వ తేదీన భారతదేశంలో అత్యవసర పరిస్థితి విధించబడింది. ఇది ప్రజాస్వామ్యంపై అతిపెద్ద దాడి. అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ అన్ని ప్రాథమిక హక్కులను కాలరాశారు. పత్రికలపై ఆంక్షలు పెట్టి అరాచకాలు వెలుగులోకి రాకుండా అడ్డుకున్నారు. లక్ష మందికి పైగా అన్యాయంగా అరెస్టులు చేశారు. ప్రజాస్వామ్యాన్ని నియంతృత్వంగా మార్చారు. సంజయ్ గాంధీ నియంతలా ప్రజల మీద పడి అరాచకాలకు పాల్పడ్డాడు. ప్రజల ఐక్యపోరాటంతో చివరకు ప్రజాస్వామ్యం విజయం సాధించింది. నియంతృత్వానికి వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన కోట్లాది మంది త్యాగాలను ఈ సందర్భంగా దేశం గుర్తు చేసుకుంటుంది. నేటికీ కాంగ్రెస్ ఈ దుశ్చర్యను ఖండించకుండా, పశ్చాత్తాపం లేకుండా ఉండటం చాలా దురదృష్టకరం. జయప్రకాష్ నారాయణ్, వాజ్‌పాయ్ వంటి ఎంతోమంది నేతలు అప్పటి పోరాటాలకు నేతృత్వం వహించారు. ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడానికి భారీ మూల్యం చెల్లించిన ఈ చారిత్రాత్మక పోరాటం చేసిన వీరులను దేశం కృతజ్ఞతతో నేడు గుర్తు చేసుకుంటుంది. దేశం వారికి సదాగౌరవం ఇస్తుంది. నేటి తరాలకు ఎమర్జెన్సీ రోజులను వివరిస్తాం' అని గజేంద్ర సింగ్ షెకావత్ పేర్కొన్నారు.

# వేమిరెడ్డి దంపతుల కృషి ఫలితమే రామతీర్థం తెప్పోత్సవం సూపర్ సక్సెస్


### - బాషా యూత్ ఫౌండేషన్ చైర్మెన్ వనమాల జనార్దన్ రావు



**విడవలూరు, (రాజధాని వార్తలు):** రామతీర్థం అంటేనే పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధి చెందిన రామలింగేశ్వర ఆలయంనలు మూలలప్రాంత భక్తులకు గుర్తు వస్తుంది. శైవ క్షేత్రంలలో కల్లా ప్రధాన మైన ఆలయంలో ప్రతి యేటా ఒక సారి అత్యంత వైభవంగా స్వామికి బ్రహ్మెహెూ త్సవాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ క్రమంలో ఆధ్యాత్మిక వేత్తలు, పారిశ్రామిక, రాజకీయా వేత్తలు, ప్రజా సేవకులు ప్రజా ప్రతినిధులు, అయిన వేమిరెడ్డి దంపతులు చొరవతో రెండవ సారి కూడా తెప్ప ఉత్సవం అత్యంత వైభవంగా జరిగింది అని బాషా యూత్ ఫౌండేషన్ చైర్మెన్ వనమాల జనార్దన్ రావు వేమిరెడ్డి దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. తాను 29 ఏళ్ల నుండి రామ తీర్థములో జరుగు బ్రహ్మోత్సవాలను చూస్తున్న అని కానీ ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి చొరవతో కార్యక్రమంలను సంయుక్తంగా సపలీ కృతం చెయ్యడం తమ ప్రాంత వాసుల అదృష్టంగా భావి స్తున్నానని అన్నారు. కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కృషితో నియోజకవర్గంకూడా అభివృద్ధి పథములో నడుస్తుందని బాషా యూత్ ఫౌండర్ అన్నారు.

## ఎమ్మెల్సీ పర్వత రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి వీరి చలపతి రావు

**కొడవలూరు, (రాజధాని వార్తలు):** వైసీపీ శాసన మండలి సభ్యులు, నెల్లూరు నగర వైసీపీ సమన్వయకర్త పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి జన్మదిన సందర్భంగా డి సి ఎం ఎస్ మాజీ చైర్మెన్ వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి వీరి చలపతిరావు నెల్లూరు నగరంలోని వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగాపర్వత రెడ్డిని గురువారం కలసి పుష్పగుచ్చాన్ని అందచేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# ఏపీ మంత్రి సంధ్యారాణిని మర్యాద పూర్వకంగా కలిసిన బీసీ సెల్ అధ్యక్షులు చిన్ని బాబు




**విడవలూరు, (తేజ పత్రిక):** ఏపీ రాష్ట్ర గిరిజన సంక్షేమ, శిశు సంక్షేమ మంత్రి గుమ్మడి సంధ్యారాణిని విడవలూరు మండలం టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు మత్స్యకార నేత చిన్ని బాబు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి నివాసముముకు విచ్చేసిన మహిళా మంత్రి ని మర్యాద పూర్వకంగా కలిసి బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెన్నా డెల్టా చైర్మెన్ జెట్టి గోపిరెడ్డి, బెజవాడ వంశీ కృష్ణ రెడ్డి, బుచ్చింగారి వెంకటేశ్వర్లు, పలువురు నాయకులు ఉన్నారు.

# రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు సహకరించిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి, టీడీపీ నేతలకు ధన్యవాదములు

### - రామతీర్థం రామలింగేశ్వర స్వామి దేవస్థానం ఉత్సవ కమిటీ చైర్మెన్ అత్తిరాల సురేష్ కృష్ణ

**విడవలూరు, (రాజధాని వార్తలు):** రామతీర్థం గ్రామంలో ఉన్న శివ పార్వ తులకు 10 రోజుల పాటు జరిగిన బ్రహ్మోత్సవాలకు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఎంపీ ప్రభాకర్ రెడ్డిలు సహకరిం చునందుకు రామతీర్థం ఆలయ ఉత్సవ కమిటీ చైర్మెన్ అత్తిరాల సురేష్ కృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. అదేవిదంగా టీడీపీ నాయకు లకు స్థానిక ఉత్సవ కమిటీ సభ్యులకు, ఆలయ అర్చకులు, పోలీస్ శాఖ తోపాటు, వివిధ శాఖ అధికారులకు స్థానిక గ్రామ నాయకులు, ఉభయకర్తలకు భక్తులకు అందరికి తాను అభినం దనలు తెలిపారు. జూన్ 16న ప్రారంభం అయిన బ్రహ్మోత్స వాలు గురువారం నేటితో ఏకాంత సేవతో ముగిసిందని అన్నారు. తెలిపారు. ఎంతో ప్రసిద్ధి చెందిన రామలింగేశ్వర ఆలయములో ఉత్సవాలకు ఎటువంటి అంతరాయము కలగ కుండా సజావుగా జరిగిశివ పార్వతులు ఆశీస్సులు అందరికి అంది ఆయురారోగ్యా లతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రదానంగా స్థానిక ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తనకు ఉత్సవ కమిటీ బాధ్యతలను అప్పగించి నందుకు ఎమ్మెల్యేప్రశాంతి రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనతో



పాటు ఉత్సవ కమిటీ సభ్యులు తరపునఅందరికి అభినందనలు తెలపడం జరిగింది అన్నారు. ప్రతి నిత్యం ఉత్స వాలను తనతో పాటు పర్వేక్షించిన ఈఓ మల్లికార్జున్ రెడ్డికి ధన్యవాదములు తెలిపారు.

# గజమాలతో పర్వత రెడ్డిని సన్మానించిన ఊటుకూరు నాగార్జున



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగరంలోని స్థానిక 13వ డివిజన్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సిటీ నియోజకవర్గ ఇన్చార్జి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ గజమాలతో పర్వత రెడ్డిని ఘనంగా సత్కరించారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన భారీ కేకును ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పర్వత రెడ్డి కట్ చేశారు. యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఊటుకూరు నాగార్జున మాట్లాడుతూ రాజకీయంగా పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మరింత ఉన్నతంగా ఎదగాలని ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాం క్షించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున స్థానిక వైసీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విపిఆర్ వికాస్‌తో యువతకు ప్రోత్సాహం

### - యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి : ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి





**బుచ్చిరెడ్డిపాలెం, (రాజధాని వార్తలు):** యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడల్లో ఉత్తమ ప్రతిభ చూపాలని కోవూరు ఎమ్మెల్యే వేమి రెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విపిఆర్ వికాస్ కార్యక్రమం కింద కొడవలూరు మండల యువ తకు క్రీడా కిట్లు అందజేసినట్లు ఆమె చెప్పారు. గురువారం నెల్లూరులోని విపిఆర్ నివాసంలో కొడవలూరు మండల యువ తకు క్రికెట్, వాలీబాల్ కిట్లను ఆమె అందజేశారు. 30 మంది యువతకు క్రికెట్ కిట్లు, 35 మందికి వాలీబాల్ కిట్లను స్థానిక నాయకుల చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతమ్మ మాట్లాడుతూ నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సహకారంతో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యువతకు కిట్లు అందజేయడం సంతోషంగా ఉం దన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఆమె సూచించారు.

యువత చైతన్యవంతులు అయితే సమాజంలో మార్పు సాధ్యమవుతుందన్నారు. క్రీడల్లో రాణిస్తూ అటు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం పొందాలన్నారు. కార్యక్ర మంలో కొడవలూరు మండల పార్టీ అధ్యక్షులు నాపా వెంకటేశ్వర్లు నాయుడు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండండి : డి ఎం & హెచ్ ఓ. డాక్టర్ సుజాత

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని డి ఎం & హెచ్ ఓ డాక్టర్ సుజాత పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం నెల్లూరు నగరంలోని ర్యాలీని డి ఎం హెచ్ ఓ డాక్టర్ సుజాత ప్రారంభించారు. అనంతరం అదనపు జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఖాదర్ వలి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ డి ఎం హెచ్ ఓ సుజాత డిఏపీసియు ప్రతినిధి శివ, నవజీవన్ సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ ప్రభావతి మరియు ఇతర సిబ్బంది, స్వచ్ఛంద




సంస్థల ప్రతినిధులు నర్సింగ్ స్టూడెంట్స్, ఏఆర్టి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ మహమ్మద్ రఫీకి నివాళులు అర్పించిన కావలి ఎమ్మెల్యే



**బుచ్చిరెడ్డిపాలెం, (రాజధాని వార్తలు):** కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి గురువారం దగదర్తి మండలం యలమంచిపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, దగదర్తి మండలం ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు మరియు ఎం.ఎస్. ఆర్ టీవీ చానల్ చైర్మన్ మహమ్మద్ రఫీ భౌతిక ఖాయాన్ని దర్శించి పూలమాల వేసి గురువారం నివాళులు అర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించారు. తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మహమ్మద్ రఫీ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉం టానని జర్నలిస్టుగా ఆయన సేవలను గుర్తుకు చేసుకుని కుటుంబానికి ఎమ్మెల్యే భరోసా కల్పించారు.

# లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాతో ఎంపీ వేమిరెడ్డి

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాని మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం ఢిల్లీలోని పార్లమెంట్ భవనంలో స్పీకర్ కార్యాలయానికి వెళ్లిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, స్పీకర్ ఓం బిర్లాని ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా శాలువాతో ఘనంగా సత్కరించి ఆయనకు శ్రీవారి ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై స్పీకర్‌తో మాట్లాడారు.



# చెల్లాయపాళెం పంచాయతీలో వికసిత భారత్ 2047 ప్రతిజ్ఞ


### - రూరల్ మండలం అధ్యక్షులు సిద్ధన మనోహర్ రెడ్డి





**బుచ్చిరెడ్డిపాలెం, (రాజధాని వార్తలు):** భారతీయ జనతా పార్టీ బుచ్చిరెడ్డిపాళెం రూరల్ మండల అధ్యక్షుడు సిద్ధన.మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని చెల్లాయపాళెం పంచాయతీలోని హరిజనవాడ,పల్లెపాళెం తదితర ప్రాంతాలలో గల స్థానిక భా.జ.పా నాయకులు మరియు గ్రామస్తులతో వికసిత భారత్ 2047 ప్రతిజ్ఞ చేయించి, అనంతరం ఇంటింటికి తిరిగి భారత ప్రధాని నరేంద్ర మోడీ 11 సంవత్సరాల సుపరిపాలనను గూర్చి ప్రజలకు వివరంగా ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల పూర్వాధ్యక్షులు గండి.రఘురామయ్య, భా.జ.పా జిల్లా అధికార ప్రతినిధి గంజాం పెంచల ప్రసాద్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి మహిమలూరు సతీష్, మండల కార్యదర్శి మచ్చా కోటేశ్వరరావు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు నెల్లూరు సుబ్రహ్మణ్యం, దళిత మోర్చా మండల అధ్యక్షుడు కట్టా ఏడుకొండలు, మైనార్టీ మోర్చా మండల అధ్యక్షుడు సయ్యద్.చాన్ భాషా, ఓబీసీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి నీలం వెంకటేశ్వర్లు, భా.జ.పా నాయకులు సయ్యద్.మౌలాలి, గంజం సునీల్, పఠాన్. ఖాదర్ బాషా, వవ్వేటి శేఖర్ మరియు స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'పెద్ది' కోసం బుచ్చిబాబు ఆ ప్రయోగం...!



మెగా ఫ్యాన్స్‌తో పాటు తెలుగు ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న సినిమా 'పెద్ది'. ఈ సినిమాకు ముందు రామ్ చరణ్ గేమ్ ఛేంజర్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెల్సిందే. ఆ సినిమా తీవ్రంగా నిరాశ పరిచిన నేపథ్యంలో ఈ సినిమా కోసం ఇంకాస్త ఎక్కువగానే చరణ్ కష్టపడుతున్నాడు. చాలా కసి మీద ఉన్న రామ్ చరణ్ పెద్ది సినిమా కోసం డే అండ్ నైట్ కష్టపడుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం సినిమా రెగ్యులర్ షూటింగ్ జరుగుతోంది. వచ్చే ఏడాది సమ్మర్ ఆరంభంలో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు గాను ఏర్పాట్లు జరుగుతున్నాయి. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం ఈ సినిమాలో ప్రత్యేకమైన పాటను దర్శకుడు బుచ్చిబాబు ప్లాన్ చేస్తున్నాడట. ఉప్పెన సినిమాతో టాలీవుడ్‌లో దర్శకుడిగా ఎంట్రీ ఇచ్చిన బుచ్చిబాబు అందరి దృష్టిని ఆకర్షించాడు. మొదటి సినిమాతోనే వంద కోట్లకు మించిన వసూళ్లు రాబట్టడంతో బుచ్చిబాబు టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారాడు. ఆయన దర్శకత్వంలో నటించేందుకు స్టార్ హీరోలు ఆసక్తి చూపించారు. ఉప్పెన విడుదల అయిన వెంటనే ఎన్టీఆర్‌తో సినిమాను చేసే అవకాశంను బుచ్చిబాబు దక్కించుకున్నాడు. కొన్ని కారణాల వల్ల సినిమా ఆలస్యం అవుతూ వచ్చింది. దాంతో ఎన్టీఆర్‌తో సినిమాను పక్కన పెట్టి రామ్ చరణ్‌తో సినిమాను మొదలు పెట్టాడు. చరణ్‌తో మూవీ కోసం దాదాపు ఏడాది వెయిట్ చేసిన బుచ్చిబాబు ప్రస్తుతం ఫుల్ స్వింగ్‌లో సినిమాను రూపొందిస్తున్నట్లు ఇండస్ట్రీ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది.

తన గురువు సుకుమార్ నుంచి అన్ని గుణాలను, సుగుణాలను పుణికి పుచ్చుకున్న బుచ్చిబాబు ఫిల్మ్ మేకింగ్ విషయంలోనూ అదే మార్క్ చూపిస్తున్నాడు. హీరోలను ఎలా చూపిస్తే ఫ్యాన్స్ ఫిదా అవుతారు, బాక్సాఫీస్ షేక్ కావాలంటే ఎలాంటి కథలు, కథనాలు కావాలి అనే విషయాలు బుచ్చిబాబు బాగానే గుర్తించినట్లు ఉన్నాడు. అందుకే తన మొదటి సినిమాలో లేని ఐటెం సాంగ్‌ను రామ్ చరణ్‌తో రూపొందిస్తున్న 'పెద్ది' సినిమాలో పెట్టబోతున్నాడట. ఈ సినిమాకు ఏ ఆర్ రెహమాన్ సంగీతాన్ని అందిస్తున్న విషయం తెల్సిందే. రెహమాన్ ఇప్పటికే ఒక ప్రత్యేకమైన పాట కోసం ట్యూన్ రెడీ చేశాడని, రాబోయే రోజుల్లో అత్యధికంగా వినిపించే పాటగా పెద్ది ఐటెం సాంగ్ నిలవబోతుందనే విశ్వాసం వ్యక్తం అవుతోంది. రామ్ చరణ్‌కు జోడీగా అతిలోక సుందరి శ్రీదేవి నట వారసురాలు జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న విషయం తెల్సిందే. హీరోయిన్‌గా జాన్వీ కపూర్ దేవర తర్వాత మరో భారీ విజయాన్ని ఈ సినిమాతో దక్కించుకుంటుందనే విశ్వాసం వ్యక్తం అవుతోంది. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న నేపథ్యంలో బాలీవుడ్‌కు చెందిన మరో స్టార్ హీరోయిన్‌తో ఈ సినిమాకి ఐటెం సాంగ్ చేయించే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. ఇప్పటికే బుచ్చిబాబు మనసులో ఒక హీరోయిన్ పేరు ఉన్నట్లు తెలుస్తోంది. ఆ హీరోయిన్ ఎవరు, ఎప్పుడు ఆ ఐటెం సాంగ్ షూటింగ్ చేస్తారు అనేది తెలియాల్సి ఉంది. నవంబర్ లేదా డిసెంబర్ వరకు పెద్ది షూటింగ్‌కు గుమ్మడి కాయ కొట్టే విధంగా దర్శకుడు బుచ్చిబాబు ప్లాన్ చేస్తున్నాడు.

# చిరంజీవి-నాగార్జున మల్టీస్టారర్



మెగాస్టార్ చిరంజీవి- కింగ్ నాగార్జునలను ఒకే ఫ్రేమ్‌లో చూడాలని మెగా-అక్కినేని అభిమానులు ఎంతగా ఆశ పడుతున్నారో? మాటల్లో చెప్పలేనిది. ఇండస్ట్రీలో ఇద్దరు బెస్ట్ ఫ్రెండ్స్ కావడంతో ఆ కలయికను వెండి తెరపై చూడాలని ఎంతో ఆశిస్తున్నారు. ఆ కాంబినేషన్‌లో సినిమా ఎప్పుడు ఉంటుందా? అని ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మరి ఆ ఛాన్స్ ఎప్పుడొస్తుందో చూడాలి. కానీ ఈ కాంబినేషన్ని తెరపై ఆవిష్కరించిన దర్శకుడు మాత్రం ఎంతో అదృష్టవంతుడై ఉండాలి. చిరు-నాగ్‌లను ఒకే సారి డైరెక్ట్ చేయడం అంటే అతడు పెట్టి పుట్టి ఉండాలి. ఆ అదృష్టవంతుడు ఎవరవుతారో చూడాలి. అలాగని కేవలం సీనియర్లకే సాధ్యమతుందా? అంటే అలాగని చెప్పలేని పరిస్థితి. నాగార్జున కొత్త దర్శకుల్ని ప్రోత్సహించడంలో ముందుంటారు. ఈ మధ్య కాలంలో చిరంజీవి కూడా అలాంటి వాళ్లను బాగానే ఎంకరేజ్ చేస్తున్నారు. కథనచ్చి అతడిపై నమ్మకముంటే వెళ్లిపోతున్నారు. సీనియర్ల కంటే వీళ్లే బెటర్ అన్న ధోరణి చిరులో కనిపిస్తుంది. కాబట్టి డైరెక్ట్ చేసే అవకాశం కేవలం సీనియర్లకే కాదు...కొత్త వాళ్లకు కూడా ఉంటుంది. కనీసం ఒక సినిమా అయినా చేసి ఉంటే అవకాశం ఈజీ అవుతుంది. చిరు-నాగ్‌ల ఇమేజ్‌ను దృష్టిలో పెట్టుకుని సరైన స్క్రిప్ట్‌తో అప్రోచ్ అయితే కొత్త రైటర్లకు అవ కాశం లేకపోలేదు. నేరుగా ఛాన్స్ రాకపోయినా? అతడి ఎంట్రీకి ఈ అవకాశం అన్నది దోహదం చేస్తుంది. ఇండస్ట్రీ విధానం మారిన నేపథ్యంలో రైటర్ నుంచి డైరెక్టర్ అవ్వడం పెద్ద విషయం కాదు. చిరు-నాగ్ లను కలపాలని గతంలోనే ఈవీవీ సత్యానారాయణ ఓ ప్రయత్నం చేసారు. కానీ సెట్ అవ్వ లేదు. అప్పటి నుంచి మరో డైరెక్టర్ అలాంటి ప్రయత్నాలు చేయలేదు. మరి ఇప్పుడా ఛాన్స్ ఎవరు తీసుకుంటారో చూడాలి.

# వార్ 2 : ఆమె ఇమేజ్ డ్యామేజ్ కంట్రోల్ అయినట్లేనా?




బాలీవుడ్ మోస్ట్ అవైటెడ్ స్పై థ్రిల్లర్ 'వార్ 2' ఈ ఏడాది ఆగస్టు 14న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో యశ్ రాజ్ ఫిల్మ్స్ బ్యానర్‌లో రూపొందిన ఈ సినిమాలో హీరోగా హృతిక్ రోషన్ నటించాడు. సూపర్ హిట్ మూవీ 'వార్'కి సీక్వెల్‌గా ఈ సినిమా రాబోతుంది. వార్ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకున్న నేపథ్యంలో సహజంగానే వార్ 2 పై అంచనాలు భారీగా ఉన్నాయి. టాలీవుడ్ స్టార్ ఎన్టీఆర్ ఈ సినిమాలో నటించడం వల్ల అంచనాలు మరింతగా పెరిగాయి. గతంలో ఎప్పుడూ ఏ బాలీవుడ్ మూవీకి లేని బజ్ ఈ సినిమాకు క్రియేట్ అయింది. ఈ సినిమాతో ఎన్టీఆర్ బాలీవుడ్‌లో ఎంట్రీ ఇవ్వబోతున్న నేపథ్యంలో అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కియారా అద్వానీ నటించింది. హృతిక్ రోషన్‌కి జోడీగా కియారా అద్వానీ నటించింది. ఈ సినిమాలో కియారా అద్వానీ పాత్ర గురించి మొదటి నుంచి ఆసక్తికర చర్చ జరుగుతోంది. ఎన్టీఆర్ బర్త్‌డే సందర్భంగా ఈ సినిమా నుంచి టీజర్ విడుదల చేశారు. టీజర్ విడుదల తర్వాత సినిమాపై ట్రోల్స్ వచ్చాయి. ముఖ్యంగా టీజర్‌లో కియారా అద్వానీ బికినీ షార్ట్స్ అందరి దృష్టిని ఆకర్షించాయి. రామ్ గోపాల్ వర్మ వంటి స్టార్ కూడా వార్ 2 లో కియారా అద్వానీ బికినీ ట్రీట్ కోసం అయినా చూడొచ్చు అంటూ కామెంట్ చేశాడు. టూ పీస్ బికినీలో కియారా అద్వానీ లుక్‌కి అంతా ఫిదా అయ్యారు. సినిమాలో ఆమె పాత్ర కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. టీజర్‌లో కియారా అద్వానీని బికినీలో చూపించడంతో అంతా కూడా సినిమా మొత్తం ఆమె గ్లామర్ డాల్‌గానే కనిపించే అవకాశాలు ఉన్నాయని భావిస్తున్నారు. ఇలాంటి స్టార్ హీరోల మల్టీస్టారర్ సినిమాల్లో కచ్చితంగా హీరోయిన్స్‌కి పెద్దగా ప్రాముఖ్యత ఉండదు. కియారా అద్వానీ విషయంలోనూ అదే జరగడం ఖాయం అనుకున్నారు. కానీ వార్ 2 లో కియారా అద్వానీ వేసిన పాత్ర కూరలో కరివేపాకు పాత్ర కాదట. ఆమె యాక్షన్ సన్నివేశాల్లోనూ కనిపించబోతుందట. ఏకంగా ఇద్దరు హీరోల్లో ఒక హీరోతో ఈమె ఫైట్ ఉంటుందని అంటున్నారు. ఆ హీరో ఎవరు అనేది తెలియాలి అంటే సినిమా విడుదల అయ్యే వరకు వెయిట్ చేయాల్సిందే. తాజాగా సినిమా 50 రోజుల్లో విడుదల కాబోతుంది అంటూ కౌంట్ డౌన్ షురూ చేశారు. ఆ సమయంలో ఎన్టీఆర్, హృతిక్ రోషన్, కియారా అద్వానీల ఫోటోలను షేర్ చేశారు. ఆ ఫోటోల్లో కియారా అద్వానీ యాక్షన్ మూడ్‌లో ఉంది. బ్లాక్ డ్రెస్‌లో కియారా అద్వానీ గన్ పట్టుకుని కనిపించింది. చాలా పవర్ ఫుల్ పాత్రలో కియారా అద్వానీ కనిపించబోతుంది అంటూ ఈ పోస్టర్‌తో మేకర్స్ చెప్పే ప్రయత్నం చేశారు. బికినీ వీడియో తర్వాత కియారా అద్వానీ పాత్ర గురించి అయిన డ్యామేజీని కంట్రోల్ చేసే విధంగా ఆ ఈ ఫోటో ఉంది అంటూ కొందరు కామెంట్ చేస్తున్నారు. కియారా అద్వానీ కచ్చితంగా ఈ సినిమాతో భారీ విజయాన్ని సొంతం చేసుకోవడం మాత్రమే కాకుండా నటిగానూ మంచి పేరు తెచ్చుకుంటుంది అనే విశ్వాసంను మేకర్స్ వ్యక్తం చేస్తున్నారు.

# చైతూ ప్రాజెక్ట్ ఆ హీరో వద్దకు వెళ్లిందా?



టాలీవుడ్ యంగ్ హీరో నాగచైతన్య.. ఇప్పుడు ఎన్‌సి 24 ప్రాజెక్ట్ తో ఫుల్ బిజీగా ఉన్న విషయం తెలిసిందే. రీసెంట్‌గా తండేల్ మూవీతో సూపర్ హిట్ అందుకున్న ఆయన.. రూ. 100 కోట్ల హిట్‌ను సొంతం చేసుకున్నారు. స్ట్రాంగ్ కమ్ బ్యాక్ ఇచ్చారు. ప్రస్తుతం కార్తీక్ దండు దర్శకత్వంలో మైథలాజికల్ మూవీలో లీడ్ రోల్‌లో నటిస్తున్నారు. ఇప్పటికే మేకర్స్ రిలీజ్ చేసిన ప్రమోషనల్ కంటెంట్‌కు సూపర్ రెస్పాన్స్ రాగా.. సినిమాపై మంచి అంచనాలు నెలకొన్నాయి. విరూపాక్షతో భారీ హిట్ అందుకున్న కార్తీక్ తీస్తుండడంతో అంతా హోప్స్ పెట్టుకున్నారు. అయితే ఇది చైతూ కెరీర్ లో 24వ సినిమా కాగా.. ల్యాండ్ మార్క్ మూవీని కిషోర్ అనే కొత్త దర్శకుడితో చైతూ చేస్తారని ఇప్పటికే టాక్ వచ్చింది. కిషోర్ చెప్పిన కథ చైతన్యకు బాగా నచ్చడంతో సినిమా చేసేందుకు సిద్ధమయ్యారని ఎప్పటి నుంచో ప్రచారం జరుగుతోంది. బాహుబలి నిర్మాతలు ఆర్కా మీడియా వర్క్స్ రూపొందిస్తుందని, టాలీవుడ్ నటుడు రానా దగ్గుబాటి సమర్పకుడిగా వ్యవహరిస్తారని వార్తలు వినిపించాయి. త్వరలో అధికారిక ప్రకటన రానుందని టాక్ వచ్చింది. కానీ ఇప్పుడు ఆ ప్రాజెక్ట్‌ను నాగచైతన్య తప్పుకున్నారని తెలుస్తోంది. కొన్ని కారణాల వల్ల తాను డ్రాప్ అవుతున్నట్లు నిర్మాతలకు ఆయన చెప్పేశారని సమాచారం. దీంతో ఆ సినిమా స్టోరీని ఎనర్జిటిక్ స్టార్ రామ్‌కు డైరెక్టర్ కిషోర్ రీసెంట్‌గా నెరేట్ చేశారని వినికిడి. కథ మొత్తం విన్న రామ్.. సానుకూలంగా స్పందించారట. స్టోరీ బాగా నచ్చిందని చెప్పారట. అలా రామ్ దాదాపు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని తెలుస్తోంది. ప్రస్తుతం తుది చర్చలు జరుగుతున్నాయని సమాచారం. త్వరలోనే మేకర్స్ అధికారిక ప్రకటన వెలువరించనున్నారని వినికిడి. అయితే ఇప్పుడు రామ్.. మహేష్ బాబు. పి దర్శకత్వంలో ఆంధ్రా కింగ్ తాలూకా మూవీ చేస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆ సినిమా షూటింగ్ జరుగుతోంది. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తుండగా.. ఉపేంద్ర కీలక పాత్ర పోషిస్తున్నారు. ఫ్యాన్ బయోపిక్‌గా రానున్న ఆ మూవీ గ్లింప్స్ రీసెంట్‌గా రిలీజ్ అయ్యి సాలిడ్ రెస్పాన్స్ అందుకుంది. ఆడియన్స్‌లో పాజిటివ్ బజ్ క్రియేట్ చేసింది. అయితే ఆ మూవీ షూటింగ్ పూర్తి చేసి.. కిషోర్ మూవీని రామ్ స్టార్ట్ చేయనున్నారని తెలుస్తోంది. మరి ఆ సినిమా ఎప్పుడు స్టార్ట్ అవుతుందో వేచి చూడాలి.

# ఘనంగా రామకోటి లిఖిత పుస్తకాల పూజా కార్యక్రమం





**అనకాపల్లి, (రాజధాని వార్తలు):** శ్రీ గౌరీ పంచాయతన దేవస్థానం నందు వెలసిన శ్రీ రామకోట స్తూపం వద్ద ఆషాడ శుద్ధ పాడ్యమి గురువారం సందర్భముగా రామకోటి లిఖిత పుస్తకాల పూజా కార్యక్రమం ఘనంగా జరిగింది. శ్రీ రామకోటి పుస్తకాలు దాత కొణతాల శివకుమార్ (రాజా) సహకారంతో 350 పుస్తకాలను ప్రచురించి, ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా వర్తక సంఘం కార్యదర్శి కొలతల లక్ష్మీనారాయణ (పెదబాబు) ప్రత్యేక పూజలు చేసి రామకోటి పుస్తకాలను స్థూపంలో వేశారు. శ్రీరామనవమి రోజున భక్తులకు అందజేశారు. భక్తులు శ్రీరామ కోటి నామాలతో పుస్తకాలు వ్రాసి ను పుస్తకాలను దేవాలయానికి ఈ పుస్తకాలను స్థూపం వద్ద ఆలయ అర్చకులు అంపోలు గోపాల్ కృష్ణ శర్మ పర్యవేక్షణలో ప్రత్యేక పూజలు నిర్వహించి, శ్రీ రామకోటి స్థూపంకి సమర్పిస్తారు.

ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కర్రి సన్యాసి నాయుడు, కార్యదర్శి బొడ్డేడ రామ సత్యనారాయణ, కోశాధికారి శరగడం జగదీష్, ఆళ్ళ మహాలక్ష్మి నాయుడు, మళ్ల సురేష్, యల్లపు వెంకటరమణ, ఆళ్ల ప్రసాద్ మరియు పాలకవర్గ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరిగింది.

# మాదక ద్రవ్యాల సేవనం వల్ల వచ్చే మానసిక శారీరక ఆరోగ్య సమస్యలపై అవగాహన







**మైలవరం, (రాజధాని వార్తలు):** అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మైలవరం ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ నందు మాదకద్ర ద్రవ్యాల వల్ల కలిగే దుష్ఫలితాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించి, మాదకద్రవ్యాల సేవనం వల్ల వచ్చే మానసిక శారీరక ఆరోగ్య సమస్యలపై అవగాహన కలిగించి, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండమని హెచ్చరించటమైనది. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ డా.ఇళ్ళ రవి, మైలవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ డాక్టర్ హరిబాబు, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జె.శ్రీనివాస్, ఎస్ఐ దుర్గాప్రసాద్, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా కోరుకొండ రాఘవ పుట్టినరోజు వేడుకలు



**అనకాపల్లి, (రాజధాని వార్తలు):** అనకాపల్లి పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు వేగి త్రినాధ్ ఆధ్వర్యంలో 84వ వార్డ్ ఇంచార్జ్ కోరుకొండ రాఘవ పుట్టినరోజు వేడుకలు భాగంగా గురువారం పాత కోర్టు వీధి సత్య సాయిబాబా మందిరంలో పేదలకు భోజనం ఏర్పాటు చేసి స్వీట్స్, తువ్వాళ్ళు పంపిణీ ముఖ్య అతిథులు పట్టణ అధ్యక్షులు మందపాటి జానకి రామరాజు, అనకాపల్లి నియోజక వర్గం యువజన విభాగం అధ్యక్షులు జాజుల రమేష్, 80వ వార్డ్ ఇంచార్జ్ కె.ఎం.నాయుడు, రాష్ట్ర గవర కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ బొడ్డేడ శివ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉగ్గిన అప్పారావు, కారుకుండి కన్నబాబు, ఆకుల సంతోష్, కోన ఉమా, పెలూరి కళ్యాణ్, చింత రాంజీ, కాంద్రేకుల శ్యాం, రెడ్డి చిన్న, వివి సంతోష్, కాంద్రేకుల తులసి రామ్, తదితరులు పాల్గొన్నారు.

# జనసేన బలోపేతమే అందరి లక్ష్యం కావాలి

## - జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర



**నాతవరం, (రాజధాని వార్తలు):** జనసేన పార్టీ బలోపేతమే అందరి లక్ష్యం కావాలని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర పిలుపునిచ్చారు. గురువారం నాతవరంలో జనసేన పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సూర్యచంద్ర మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిర్ణయాలు, ఆశయాల మేరకే ప్రతీ ఒక్క జనసైనికులు నడుచుకోని పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలను అనుగుణంగా పని చేసిన వారికి తగిన స్థానం. గుర్తింపు ఎప్పుడు ఉంటుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే రాష్ట్రం అభివృద్ధి వైపు దూసుకుపోతుందన్నారు. ప్రభుత్వంలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలని నిరంతరం పరితపించే వ్యక్తి జనసేన అధ్యక్షులు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అని కొనియాడారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని, సుపరిపాలనను చూసి నేడు కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారాలు అందిస్తుండటంతో రాష్ట్రం అన్ని రంగాల్లో సమిష్టి అభివృద్ధి సాధిస్తూ స్వర్ణాంధ్ర 2047 సాధించే దిశగా అడుగులు వేస్తుందన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరాశాఖ, పర్యావరణ, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. భవిష్యత్ మరెన్ని కార్యక్రమాలతో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. జనసైనికులు అందరూ కలిసిమెలిసి ఉండి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో జనసేన పార్టీ బలోపేతమే ధ్యేయంగా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి విశాఖ జిల్లా ఉపాధ్యక్షులు వూడి చక్రవర్తి, జిల్లా సెక్రటరీ పంచాడ హరినాథ్, నాతవరం మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ, పంచాడ అసేన్ కుమార్, పోలుపర్తి శ్రీనివాస్, శేఖర్, మాకిరెడ్డి వెంకటరమణ, అధిక సంఖ్యలో జనసైనికులు పాల్గన్నారు.

# నషా ముక్త భారత్ వైపు చింతపల్లి అడుగు

## - మాదక ద్రవ్య దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా డిగ్రీ కళాశాలలో అవగాహన కార్యక్రమం

**అల్లూరు జిల్లా, చింతపల్లి, (రాజధాని వార్తలు):** అంతర్జాతీయ మాదక ద్రవ్య దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, చింతపల్లిలో "నషా ముక్త భారత్ అభియాన్" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.విజయభారతి సూచనల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శ్రీనివాస్ పాత్రుడు విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక నష్టాలను వివరించారు. అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ వీ. రమణ మాట్లాడుతూ మాదకద్రవ్యాలను సేవించడం, రవాణా చేయడం వంటి చర్యలు చట్టరీత్యా శిక్షార్హమని స్పష్టం చేశారు. కార్యక్రమ కోఆర్డినేటర్ ఐ.రవీంద్ర నాయక్ మాట్లాడుతూ నేటి యువత మాదక ద్రవ్యాల వలన తీవ్ర సమస్యలకు గురవుతున్నారని, వీటికి దూరంగా ఉండటం అవసరమన్నారు. మత్తు పదార్థాల నిర్మూలనకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ అధ్యాపకురాలు కె.లీలా పావని, ఇతర అధ్యాపక బృందం, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు




పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం మాదకద్రవ్య వ్యతిరేక ప్రచార ర్యాలీ నిర్వహించారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్రను సత్కరించిన రాష్ట్ర అక్కినేని అభిమానులు

**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** విశాఖపట్నం రైల్వే న్యూ కాలనీ కళ్యాణ మండపంలో అక్కినేని సీనియర్ అభిమానులు సమావేశమై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్రను ఎంతో అభిమానంతో సత్కరించి అభినందించారు. అనంతరం ఈ సందర్భంగా అక్కినేని సీనియర్ అభిమాని నవీన్ ప్రసాద్ మాట్లాడుతూ అక్కినేని వంశాభిమాని, మంచి వ్యక్తిత్వం ఉన్న వ్యక్తి, నిత్య ప్రజా సేవకులు అయినటువంటి మళ్ళ సురేం ద్రకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ పదవి వరిం చడం అక్కినేని వంశాభిమానులుగా మాకు ఎంతో గర్వకారణంగా ఉందన్నారు రాబోయే కాలంలో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి, ప్రజాసేవ చేయాలని కాకినాడకు చెందిన మరో అక్కినేని సీనియర్ అభిమాని బొలిశెట్టి సుబ్బారావు అన్నారు. తదుపరి రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర మాట్లాడుతూ ఎంతో అభిమానంతో నన్ను సన్మానించి అభినందించడం ఎంతో ఆనందదాయకంగా ఉందని, నాపై చూపెట్టిన ప్రేమ, అభిమానం మరువలేనిదని అక్కినేని వంశాభిమానులకు ఎప్పుడు మీ అందరికీ అందుబాటులో ఉంటానని తెలియజేస్తూ, మీ ప్రేమకు నా హృదయ



పూర్వక కృతజ్ఞతలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అభిమానులు నవీన్ ప్రసాద్ (వైజాగ్), బొలిశెట్టి సుబ్బారావు (కాకినాడ), డాక్టర్ చిత్తూరు సుకుమార్ రెడ్డి (శ్రీకాళహస్తి), షఫీ (విజయవాడ) నాగిరెడ్డి, గోపాలరావు (చీపురుపల్లి), పివి రమణారెడ్డి, కోనాడ వెంకటరావు, దిబ్బ శంకరరావు, ఆర్.అప్పారావు, కాకర శ్రీనివాస్, వీర్రాజు, దాసు, సిహెచ్ అవతారం (అవ్వ), ఎస్ భానుచందర్ (అఖి), జొన్నాడ సురేష్, మరియు మళ్ళ సూరిబాబు, పైలా గోపి, ఆకుల నానాజీ, వేగి కృష్ణ, తదితరులు అభిమానులు పాల్గొన్నారు.

# తొలి రథయాత్ర ఏర్పాట్లు పరిశీలించిన డీఎస్పీ శ్రావణి





**అనకాపల్లి, (రాజధాని వార్తలు):** అనకాపల్లి గవరపాలెం అగ్గి చెట్టు వద్ద కొలువైన శ్రీ సుభద్ర బలభద్ర సమేత జగన్నాథ స్వామి వారి దేవస్థానంలో తొలి రథయాత్ర ఏర్పాట్లు పరిశీలించిన డీఎస్పీ శ్రావణి, గురువారం ముందుగా ఆమె స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు ఆమెను ఘనంగా సత్కరించారు.

ఈ సిఐలు టీవీ విజయ్ కుమార్, వెంకటనారాయణ, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ దాడి బుజ్జి, ఆలయ కార్య నిర్వహణ అధికారి బి మురళీ, ఆలయ కమిటీ ధర్మకర్తలు. బుద్ధ ఆదిలక్ష్మి, యల్లబిల్లి ధనలక్ష్మి, కాంద్రేగుల మహాలక్ష్మి, పేకేటి తులసి, భుగాతా కోటేశ్వరరావు, యండపల్లి చంద్రశేఖర్, మంగళపల్లి వివి సుబ్రహ్మణ్యం, బోడ్డేడ వెంకట చలపతిరావు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి : జడ్జి ఎం.శైలజ పిలుపు

**మైలవరం, (రాజధాని వార్తలు):** జాతీయ లోక్ అదాలత్ జులై 5వ తేదీన జరుగుతున్న సందర్భంగా రాజీ చేసుకోదగిన కేసులు పరిష్కారానికి కక్షిదారులను ప్రోత్సహించాలని మైలవరం మండల న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్, జడ్జి ఎం.శైలజ పిలుపునిచ్చారు. స్థానిక కోర్ట్ హాల్లో గురువారం ఉదయం కోర్టు పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్ అధికారులతో, న్యాయవాదులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జడ్జి ప్రసంగించారు. కక్షిదారులు సమయం, డబ్బు వృధా కాకుండా లోక్ అదాలత్‌లో తమ వివాదాలను పరిష్కారం చేసుకోవాల్సింది అని సూచించారు. లోక్ అదాలత్లో రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, చెక్కు బౌన్స్ కేసులు, మనోవర్తి, సివిల్ బీబ్యాంక్ కేసులు పరిష్కారం చేసుకోవాలని అందుకు జులై 5వ తేదీ జరుగు జాతీయ లోక్ అదాలత్‌ను జయప్రదం చేయాలని,



ఎక్కువ సంఖ్యలో కేసులు పరిష్కారం కావాలని కోరారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan